## అక్రమ నిర్మాణం...

# ఆపై బెదిరింపులు

- బంజారాహిల్స్ కు చెందిన ఓ నాయకుడి అనుచరుడి నిర్వాకం
- రావినారాయణరెడ్డి నగర్లో నాలుగంతస్థుల నిర్మాణం
- బల్దియా అనుమతులతో పనిలేదంటూ అల్లరిమూకలతో బెదిరింపులు
- రాజకీయ నాయకుల పేర్లు చెప్పి పబ్బం గడుపుకుంటున్నవైనం
- చర్యలు తీసుకోవాలంటున్న స్థానికులు




**గాజులరామారం, నవతరం:** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కుత్బుల్లాపూర్ జోన్ గాజులరామారం సర్కిల్ - 57 లో ఓ భవన నిర్మాణదారుడు టౌన్ ప్లానింగ్ అధికారుల నుండి ఎలాంటి అనుమతులు పొందకుండానే నాలుగు అంతస్థుల భవన నిర్మాణ పనులు కొనసాగిస్తున్నాడు. సదరు అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇదిలా ఉండగా, సదరు నిర్మాణదారుడు చారి తనకు అనుమతులతో పనిలేదంటూ... జూబ్లీహిల్స్ కు చెందిన ఓ రాజకీయ నాయకుడి పేరు చెప్పుకుంటూ ఫిర్యాదుదారులపై బెదిరింపులకు పాల్పడుతున్నట్టు తెలుస్తుంది. ఈ నిర్మాణానికి దగ్గరలోనే అరకొర అనుమతులతో మరిన్ని అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నట్టు సమాచారం. ఇకనైనా ఈ నిర్మాణం తో పాటు స్థానికంగా వెలుస్తున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుని, అక్రమ నిర్మానాలను నేలమట్టం చేయాలని స్థానిక ప్రజలు, ఫిర్యాదుదారులు డిమాండ్ చేస్తున్నారు.

# విలేకరులపై ఇసుక మాఫియా దాడి

- సీఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లాలో విలేకరులపై కాంగ్రెస్ ఇసుక మాఫియా దాడిని ఖండించిన తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్





**నారాయణపేట, నవతరం :** నారాయణపేట జిల్లాలోని కృష్ణానది పరివాహక ప్రాంతంలో అక్రమ ఇసుక రవాణా కవరేజ్ కోసం వెళ్లిన నమస్తే తెలంగాణ మాగనూరు రిపోర్టర్ రాముపై, ఫోటోగ్రాఫర్ తాహెర్‌పై వాకిటి నారాయణ అను చరులు దాడి చేసారు. ఇసుక మాఫియా దాడిలో రాము, తాహెర్‌లకు గాయాలు కాగా దాడి చేసిన వాకిటి నారాయణ, ఆయన అనుచరులపై వెంటనే కేసు నమోదు చేసి, కఠినంగా చర్యలు తీసుకోవాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ లు డిమాండ్ చేశారు.

# సాంస్కృతిక సేన జిల్లా అధ్యక్షులుగా దుడ్డు రాహుల్

- జిల్లా అధ్యక్షుని చేత,నియామక పత్రం అందుకున్న దుడ్డు రాహుల్
- డా. నర్సింలు పల్లంపల్లి



**మేడ్చల్ జిల్లా బ్యూరో, నవతరం:** మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక సేన జిల్లా అధ్యక్షునిగా నియమించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిసిసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నా నియామకానికి,సహకరించిన మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వజ్రెష్ యాదవ్ కుద్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక సేన రాష్ట్ర అధ్యక్షులు చక్రాల రఘు అన్న కి సాంస్కృతిక శాఖ సలహామండలి సభ్యులు దరువు అంజన్న కి ధన్యవాదాలు తెలుపుతూ నేడు జిల్లా అధ్యక్షులు వజ్రశ్ యాదవ్ చేతుల మీదుగా నియామాకా పత్రం అందుకున్న సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ నమస్కరిస్తూ గత 20 సంవత్సరాలుగా కళా రంగంలో కాంగ్రెస్ పార్టీ కోసం అనేక బహిరంగ సభలలో కవిగా గాయకునిగా సేవలందించిన తరుణంలో నాపై నమ్మకం ఉంచి జిల్లా ఆధాక్షునిగా ఎన్నుకోవడం చాలా సంతోషంగా ఉంది ఈ పదవి వాళ్ళ నాపై ఇంకా బాధ్యత పెరిగింది అని భావిస్తూ ప్రభుత్వం చేపట్టే ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే కళాకారుణిగా నాబాధ్యత గా భావిస్తున్నాను మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తానని నన్ను జిల్లా ఆదాయక్షునిగా ఎన్నుకోవడానికి నాకు సహకరించిన తోటి కళాకారులకు పార్టీ నాయకులకు అందరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ మీ రాహుల్ మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక సేన జిల్లా అధ్యక్షులు. ఈ కార్యక్రమంలో కార్య దర్శి కొడమగుండ్ల అమృతయ్య, పోచంపల్లి బాలరాజు, కార్య నిర్వాహక అధ్యక్షునిగా గాజ్జల రాంచందర్ లను నియమించారు. ఈ కార్యక్రమంలో మిత్ర సంఘామైన ప్రజానాట్యమండలి జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు ప్రవీణ్,డప్పు రామస్వామీ, రాములు, పోతారాజు సోమయ్య, కొంగర నరహరి, సయ్యద్ జిలాని పాషా తదితరులు రాహుల్ కీ శుభాకాంక్షలు తెలిపారు.

# కల్తీ రాయుళ్లపై హెచ్-ఫాస్ట్ యాక్షన్‌షురూ! - ఆహార కల్తీకి పాల్పడిన ఆరుగురు అరెస్టు

కొంతమంది అక్రమార్కులు ఆహార పదార్థాలను విచ్చలవిడిగా కల్తీ చేస్తూ సమాజంపై నిశ్శబ్ద



**సికింద్రాబాద్:** దాడికి దిగుతున్నారు. రసాయనాలు, నాణ్యత లేని కల్తీ ఆహారపదార్థాలతో ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు. కల్తీ ఆహారంపై ఉక్కుపాదం మోపాలన్న ప్రభుత్వ ఆదేశాలతో కల్తీ రాయుళ్లపై హెచ్-ఫాస్ట్ కొరడా ఝులిపించింది. ఈ మేరకు నగరంలోని బహదూర్?పురా, కిషన్?ాగ్, సికింద్రాబాద్?, మల్కాజ్‌గిరి, బేగంబజార్?లో హెచ్?-ఫాస్ట్? సిబ్బంది, పోలీసులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. ఆహార కల్తీకి పాల్పడుతున్న ఆరుగురు వ్యాపారులను అరెస్టు చేశారు.వాడిన నూనెలే పదేపదే వినియోగిస్తూ : అధికారుల తనిఖీలో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. అత్యంత అపరిశుభ్ర వాతావరణంలో ఆహారపదార్థాలు తయారు చేస్తున్నట్లుగా గుర్తించారు. వాడిన నూనెను పదేపదే వాడుతూ, ప్రమాదకర రంగులు కలుపుతున్నట్లు తనిఖీల్లో బయటపడింది. ఆహారం తయారీలో గడువు తీరిన పదార్థాలను నిర్వాహకులు వాడుతున్నట్లుగా గుర్తించారు. ఎఫ్?ఎస్?ఎస్?ఏఐ గుర్తింపు లేకుండానే వ్యాపారాలు చేస్తున్నారు. కల్తీ ఆహారంపై టోల్‌ఫ్రీ నంబర్? 87126 61212కు ఫిర్యాదు చేయాలని పోలీసులు సూచించారు.ఆహార కల్తీపై కఠిన చట్టం : ఆహార, ఔషధాల కల్తీ నిరోధానికి కఠిన చట్టం రూపొందించాలని శనివారం జరిగిన సమావేశంలో అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. కూరగాయలు, పండ్లు, పాలు తదితర ఆహార పదార్థాలు కల్తీమయం కావడంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఆహార, ఔషధ కల్తీ నియంత్రణపై ఎంసీహెచ్‌ఆర్డీలో రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించిన విషయం తెలిసిందే. ఆకుకూరలు, కూరగాయలు, పాలు ఎక్కువ రోజులు నిల్వ ఉంచేందుకు, పండ్లను త్వరగా మగ్గించేందుకు విచ్చలవిడిగా రసాయనాలు వాడుతుండడం వల్ల ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారన్నారు. ఆహార పదార్థాల కల్తీపై సమీక్ష : ఎరువులు, పురుగు మందులు అధికంగా వాడటం కారణంగా పంట ఉత్పత్తుల్లోనూ రసాయన అవశేషాలు బయటపడి దిగుమతి చేసుకునేందుకు విదేశాలు నిరాకరిస్తున్నాయని వివరించారు. మార్కెట్?లో సేంద్రియ ఉత్పత్తుల పేరుతో అధిక ధరలకు అమ్ముతున్నారని, అయితే అవి ఆర్గానిక్? ఉత్పత్తులేనని నిర్ధారించేందుకు సరైన వ్యవస్థలు లేవని అధికారులతో సమీక్ష సందర్భంగా రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ నేపథ్యంలో కల్తీల నిరోధానికి సమగ్ర చట్టాలు ఉన్న దేశాలకు వెళ్లి అక్కడి విధానాలను అధ్యయనం చేసి సమగ్ర నివేదిక తయారు చేయాలని అధికారుల సీఎం ఆదేశించిన విషయం తెలిసిందే. బిల్లు రూపొందించి శాసనసభలో సమగ్రంగా చర్చించడంతో పాటు ప్రజల అభిప్రాయాలు స్వీకరించనున్నట్లుగా ఆయన తెలిపారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియ వేగవంతం

- క్షేత్రస్థాయిలో ప్రత్యేక సంక్షిప్త ఓటరు జాబితా సవరణ ప్రక్రియ
- పరిశీలించిన కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు బుచ్చిరెడ్డి, సయ్యద్ రషీద్, 279 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుమస్తా మధుసూదన్





**కుత్బుల్లాపూర్, నవతరం:** రోడమేస్త్రి నగర్ డివిజన్ ఎన్టీఆర్ నగర్ బస్తీలో కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సీనియర్ నాయకులు రజాక్ ఆధ్వర్యంలో ఎస్.ఐ.ఆర్ క్యాంప్ ఏర్పాటు చేసి బూత్ నెంబర 368, 369, 370 ఏనుమరేషన్ ఫామ్ ఫిల్ అప్ చేపిస్తూ, అప్లికేషన్ ఆన్లైన్ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఫారల పంపిణీ, దరఖాస్తుల స్వీకరణ, ఓటర్లకు అందుతున్న సహాయం, ప్రజల స్పందన వంటి అంశాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ మైనార్టీ నాయకులు మొయిన్, సీనియర్ నాయకులు వెంకట్ అంజాద్, యూత్ కాంగ్రెస్ కుత్బుల్లాపూర్ జనరల్ సెక్రెటరీ సాయి 279 డివిజన్ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ సందీప్ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ నవాజ్, యూత్ కాంగ్రెస్ నాయకులు నరేష్ సింగ్ మరియు మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గాజులరామారంలో టౌన్ ప్లానింగ్ యాక్షన్





**కుత్బుల్లాపూర్, నవతరం:** గాజులరామారం సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలపై జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ శాఖ మరోసారి ఉక్కుపాదం మోపింది. మల్లారెడ్డి నగర్ ఫేస్ -2లో అనుమతులకు విరుద్ధంగా నిర్మించిన భవనంపై శనివారం భారీ డెమోలేషన్ నిర్వహించింది. డిప్యూటీ కమిషనర్ వెంకట రాములు ఆదేశాల మేరకు టౌన్ ప్లానింగ్ అధికారులు గ్యాస్ కట్టర్లతో స్లాబ్ ను కట్ చేసి అక్రమ నిర్మాణ భాగాలను తొలగించారు. భారీ పోలీసు బందోబస్తు మధ్య ఈ చర్యలు పూర్తయ్యాయి.

**నిబంధనలు అతిక్రమిస్తే ఉపేక్ష లేదు**

అనుమతులు పొందిన ప్లాన్కు భిన్నంగా నిర్మాణాలు చేపట్టే వారిపై రాజీ లేకుండా చర్యలు కొనసాగుతాయని డిప్యూటీ కమిషనర్ వెంకట రాములు స్పష్టం చేశారు. భవన నిర్మాణాలు తప్పనిసరిగా జీహెచ్ఎంసీ మంజూరు చేసిన అనుమతుల ప్రకారమే ఉండాలని, అదనపు అంతస్తులు, సెట్బ్యాక్ ఉల్లంఘనలు, అక్రమ నిర్మాణాలు గుర్తిస్తే వెంటనే కూల్చివేతలతో పాటు చట్టపరమైన చర్యలు కూడా తీసుకుంటామని హెచ్చరించారు.

**ప్రత్యేక డ్రైవ్ కొనసాగింపు**

గాజులరామారం సర్కిల్లో అక్రమ నిర్మాణాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని అధికారులు తెలిపారు. ఫిర్యాదులు, తనిఖీల ఆధారంగా నిబంధనలు ఉల్లంఘించిన భవనాలపై వరుసగా చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ప్రజలు భవన నిర్మాణాలకు ముందు అవసరమైన అనుమతులు తీసుకుని, మంజూరైన ప్లాను అనుగుణంగా మాత్రమే నిర్మాణాలు చేపట్టాలని సూచించారు.

**అధికారుల సమక్షంలో డెమోలేషన్**

డెమోలేషన్ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ ఏసీపీ సుమిత్ర, టీపీఎస్ సరిత, టౌన్ ప్లానింగ్ సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొని కూల్చివేత ప్రక్రియను పర్యవేక్షించారు. అక్రమ నిర్మాణాలపై భవిష్యత్తులోనూ ఇదే స్థాయిలో చర్యలు కొనసాగుతాయని టౌన్ ప్లానింగ్ అధికారులు స్పష్టం చేశారు.

